అదనపు భవనాలను నిర్మించాలి : ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - పలాస : ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయడం కూటమి ప్రభుత్వ భాద్యతని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. వజ్రపుకొత్తూరు మండలం అనంతగిరి, మందస మండలం డిమిరియా ప్రభుత్వ పాఠశాలల్లో అధునపు భవనాలు నిర్మించాలని కోరుతూ బుధవారం శాసనసభలో సర్వ శిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అదనపు భవనాలను నిర్మించాలని వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్, ఈ అంశమై చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే శిరీష తెలిపారు.

కొత్తమ్మతల్లి ఉత్సవాలలో..
హిందూ సంప్రదాయాలను మంటగలిపారు

- గర్భగుడిలోనే పాదరక్షలతో పోలీసులు విధులు నిర్వహణ
- కలెక్టర్ ఇచ్చిన పాత్రికేయుల ఎక్రిడేషన్ కే లెక్కలేదు
- ట్రస్టు బోర్డుచైర్మన్ కు అవమానం - పోలీసులు అత్యుత్సాహం. ఇది నిర్వహుకుల వైఫల్యం
- స్థానిక విలేకరులపై జులుం ప్రదర్శించిన జలుమూరు ఎస్సై
- ఆలయ చైర్మన్ కుటుంబ సభ్యుల్ని లోపలికి పంపించలేదు. మీరెంత అంటూ విలేకర్లపై రెచ్చిపోయిన ఎస్.ఐ

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : భక్తులతో ప్రేమపూర్వకంగా ఉంటూ సేవలందించాలన్న జిల్లా ఎస్పీ ఆదేశాలను పోలీసులు బేఖాతర్ చేశారు. కోటబొమ్మాళి కొత్తమ్మ తల్లి ఉత్సవాల సందర్భంగా ఒక హెడ్‌కానిస్టేబుళ్లు ఆలయగర్భ గుడివద్ద పాదరక్షలతోనే విధులు నిర్వహించడం అందరినీ ఆశ్చర్యనీకి గురిచేసింది. అలాగే ఆలయం ముఖద్వారం వద్ద ఉన్న జలుమూరు ఎస్ఐ విలేకరులు లోపలికి వెళ్లడానికి వీల్లేదంటూ జులుం ప్రదర్శించారు. మేము స్థానిక విలేకరుల మని జిల్లా కలెక్టర్ ఇచ్చిన అక్రిడేషన్ కార్డు చూపించినా, ఆలయ ఈ.వో ఇచ్చిన పాస్ చూపించినా లోపలకు విడిచిపెట్టని పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలుసుకొని ఆలయ చైర్మన్ కోరాడ గోవిందరావు అక్కడికి చేరుకొని వీరంతా స్థానిక విలేకరులని లోపలికి పంపించాలని చెప్పినా కూడా చైర్మన్ ఐతే ఏంటి, చైర్మన్ అంటే నాకేమైనా గొప్పా అంటూ ఆయనపై విరుచుకు పడ్డారు. అంతకుముందు ఆలయ చైర్మన్ కోరాడ గోవిందరావు కుటుంబ సభ్యులకు కూడా లోపలకు అనుమతించలేదు. కానీ ఎస్సైకి సంబం ధించిన కుటుంబ సభ్యులు గాని, స్నేహితులు గాని, జలుమూరు మండలానికి సంబం ధించిన పరిచయస్తులు గాని, వారు కనపడితే ఈయనే దగ్గరుండి లోపలకు పంపిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఆలయ ఈ.వో చెప్పినా ఆ ఎస్సై కనీసం గౌరవించక పోవడం బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా అమ్మవారి ఉత్సవాలు జరుగుతున్నాయని, పోలీసు సిబ్బంది అంతా భక్తులతో మర్యాదపూర్వకంగా, ప్రేమ పూర్వకంగా వ్యవహరించాలనే మంత్రి సూచనలు మంటగలసిపోయాని సర్వత్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో నిర్వాహుకుల వైఫల్యం కుడా ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. మొత మ్మీద ఎన్నడూలేని విధంగా భక్తులు అనేకవిధాలుగా ఇబ్బందులు ఎదుర్కున్నారనే చెప్పక తప్పదు.

ఐతంలో నూతన సాంకేతిక నైపుణ్యాలపై వర్క్‌షాప్

విశాలాంధ్ర - టెక్కలి : సమీపంలోని ఐతం ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న సియమ్స్ ఎక్సలెన్స్ ల్యాబ్‌లో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సర ఈఈఈ విద్యార్థులకు పీసీబీ డిజైన్‌పై రెండు వారాల వర్క్‌షాప్ ప్రారంభమైనట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ వివి.నాగేశ్వరావు తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నారు. లైవ్‌వైర్ సాఫ్ట్‌వేర్ సహాయంతో సర్క్యూట్ రూపకల్పన, పిసిహెచ్ విజార్డ్ సాఫ్ట్‌వేర్ ద్వారా పీసీబీ లేఅవుట్ తయారీ, ఈడి సాఫ్ట్‌వేర్ వినియోగం, డబుల్ లేయర్ పీసీబీ డిజైన్ పద్ధతులు వంటి అంశాలపై శిక్షణ అందిస్తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఎపిఎస్ఎస్‌డిసి ట్రైనర్ ఎస్ కె రుబీనా, శ్రీ మహిధర్ లు పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమములో పాల్గొన్న విద్యార్థులకు, కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డా.ఎ.ఎస్. శ్రీనివాస రావు, ఈఈఈ విభాగాధిపతి డా.డి.విజయకుమార్, స్వాక్ డా.బి.రామారావు, విభాగ కోఆర్డినేటర్ జి. అశోక్ ప్రోత్సహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందించడమే కాకుండా పరిశ్రమల అవసరాలకు తగ్గ నైపుణ్యాలను అందిస్తాయని తెలిపారు.

కొత్త జిల్లాతోనే పరిపాలన సౌలభ్యం

విశాలాంధ్ర - కవిటి : ఇచ్ఛాపురం, పలాస కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేస్తే కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందడంతో పాటు పరిపాలన సౌలభ్యం ఏర్పడుతుందని ఎమ్మెల్సీ నర్తు. రామారావు అన్నారు. ఈ మేరకు బుధవారం శాసన మండలిలో ఆయన ఉద్దానం సమస్యలపై ప్రస్తావించారు. ఇచ్చాపురం, పలాస నియోజకవర్గాల్లో రాష్ట్రానికి చివారున ఉండడంతో అభివృద్ధి ఫలాలు అందడంలేదని కొత్త జిల్లాగా ఏర్పాటు చేస్తే రోగులకు ఇబ్బందులు తొలగితాయని, జిల్లా కేంద్రం ఇచ్చాపురంకు 140 కిలో మీటర్ల దూరంలో ఉండడంతో ఏ చిన్న పని కోసం వెళ్లినా రోజంతా పోతుందని, సమస్యను గుర్తించి ఇచ్చాపురం, పలాస కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేయాలని కోరారు.

జగన్మోహన్ రెడ్డిని కలిసిన కోట

విశాలాంధ్ర - ఆమదాలవలస : వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జిల్లా వైసిపి అధికార ప్రతినిధి కోట గోవింద రావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి గోవిందరావు భుజం తట్టి బాగు న్నావా గోవింద్ అంటూ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి చిత్ర పటాన్ని మాజీ సీఎం జగన్ కు కోట అందజేశారు. అనంతరం ఆమదాలవలస నియోజకవర్గ పరిస్థి తులపై ఆరా తీశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ,రాజకీయ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి కోటకు చెప్పారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే మీ లాంటి వాళ్ళు పార్టీకి అత్యవసరమని, సేవలకు గుర్తింపుగా రాబోయే రోజుల్లో నియోజకవర్గ ప్రతినిధిగా గుర్తింపు పొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని భరోసా కల్పించారు.

ఎమ్మెల్యే ఎన్ఈఆర్‌పై మాజీ ఎమ్మెల్యే గొర్లె ఆరోపణలు అసత్యం

విశాలాంధ్ర - రణస్థలం : ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పై చేసిన ఆరోపణలను ఖండిస్తూ బుధవారం ఎమ్మెల్యే ఎన్ఈఆర్ క్యాంప్ కార్యాలయంలో రణస్థలం మండల పార్టీ అధ్యక్షులు లంక శ్యామలరావు ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ఐదేళ్ల పదవీకాలంలో అసెంబ్లీ అనే దేవాలయంలో ఎప్పుడైనా ఎచ్చెర్ల నియోజకవర్గ సమస్యలపై గొంతు విప్పారా అని మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ని వారు ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ఎన్నిసార్లు మాట్లాడారో ఎమ్మెల్యే ఎన్ఈఆర్ ట్రాక్ రికార్డ్ ఎచ్చెర్ల ప్రజలందరికీ తెలిసిందే అని వారు స్పష్టం చేశారు. తమాజీ ఎమ్మెల్యే హయాంలో గ్రావెల్ కొండల దోపిడీ, అక్రమ తవ్వకాల ద్వారా వనరుల ధ్వంసం జరిగిందని, కొండములగాం కొండపై పరిమితులు మించి తవ్వకాలకు 5 కోట్ల జరిమానా విధించబడిన విషయం కూడా ప్రజలకు తెలుసని గుర్తు చేశారు. సంచాం కొండపై జీకె ఇన్‌ఫ్రా పేరుతో లైసెన్స్ పొందడం కూడా మాజీ ఎమ్మెల్యే బినామీ వ్యవహారమని వారు ఆరోపించారు. ప్రస్తుతం యువత కోసం ఎన్‌పీసీఐఎల్ వారి సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను నిర్మిస్తున్న క్రమంలో కొండను చదును చేసి, ఆ మట్టిని రణస్థలం ఫ్లైఓవర్ నిర్మాణానికి వినియోగించడం ప్రజల మేలు కోసం జరుగుతుంటే దానిని వనరుల ధ్వంసం అంటున్న మాజీ ఎమ్మెల్యే మాటలు కేవలం అక్కసు మాత్రమే అని స్పష్టం చేశారు. ప్రజల మన్ననలతో, వారి విశ్వాసంతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే ఎన్ఈఆర్ సేవాభావం ఇటువంటి చవకబారు ఆరోపణలతో దెబ్బతినదని స్పష్టం చేశారు.ప్రజల విశ్వాసం, మద్దతే ఎమ్మెల్యే ఎన్ఈఆర్‌కు అసలు బలం అని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో లావేరు, రణస్థలం మండలం బిజెపి అధ్యక్షులు లుకలాపు అప్పల నాయుడు, మహంతి అనంత్, సర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షులు పిన్నింటి బానోజీ నాయుడు, మాజీ సర్పంచ్ పిసిని జగన్నాథం నాయుడు, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము, పైడి భీమవరం సర్పంచ్ ప్రతినిధి రౌతు శ్రీనివాసరావు, మండలం ప్రధానకార్యదర్శి మండపాక కనకరావు, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు లంక అప్పలనాయుడు, నారాయణశెట్టి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తేనేల సురేష్, మాజీ సర్పంచ్ రామినాయుడు, ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ,మండల బిజెపి ప్రధానకార్యదర్శి జక్కంపూడి రామ్మోహన్, బిజెపి సోషల్ మీడియా మండల కన్వీనర్ కొనపల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

సేవ దృక్పథమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం : ప్రిన్సిపాల్ సింహాచలంనాయుడు

విశాలాంధ్ర - కవిటి : సేవ దృక్పథంతో ఏర్పడిన సంస్తే ఎన్ఎస్-ఎస్ అని విద్యార్థులు చదువుతో పాటు సమాజానికి సేవ చేయడమేనని దాని లక్ష్యమని ప్రిన్సిపాల్ కె.సింహాచలం నాయుడు అన్నారు. ఈ మేరకు బుధవారం కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్-2 ఆధ్వర్యంలో పథకం ప్రారంభించి 57 ఏళ్లు పూర్తియిన సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ఆకృతిలో చేసిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు,మాజీ సర్పంచ్ ఆరంగి మధు, ఆరంగి. త్రివిక్రమరావు, బి. తిరుమల కుమార్, వి.రంగారావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎన్ విశ్వనాథం, విశ్రాంత అధ్యాపకులు పివి రమణ, ఎన్ఎస్ఎస్ పిఓ జే.పాపారావు, అధ్యాపకులు జి.విష్ణుమూర్తి, పి.హరి, కె.ఉగాది నాయుడు, డి.అనసూయ, బి.శ్రీను బాబు, కె.కరుణశ్రీ, డి.రమేష్, ఎల్.ఆనంద్, జనార్ధన్, బి అంజన, విద్యార్థులు పాల్గొన్నారు.

అధిక యూరియాతో వరికి అనర్థం

విశాలాంధ్ర - సోంపేట : యూరియా వాడకంపై రైతులు మంచి అవగాహన కలిగి ఉండాలని సోంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు టి.భవానీశంకరరావు, మండల వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి రైతులకు కోరారు. ఈ మండలం బారువ గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఎరువుల యాజమాన్యంపై వివరించారు. యూరియా అధికంగా వాడడం వలన తెగుళ్లు ఆశించే ప్రమాదం ఉంటుందని వ్యవసాయ శాఖ సూచించిన మేరకే ఎరువులు పరిమితంగా వాడాలని అన్నారు. ప్రస్తుతం వరి పంటకు పొడ తెగులు, ఆకుముడత ఆశించే ప్రమాదం ఉన్నందున యూరియా వాడకం తగ్గించాలని కోరారు. అనంతరం ప్రైవేటు ఎరువుల దుకాణంలో ఎరువుల స్టాకు, రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శంకర్, మౌనిక, వైస్ ఎంపీపీ గుర్రాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శ

విశాలాంధ్ర - మందస : మండలం పితాతొలి గ్రామానికి చెందిన దివంగత నేత మజ్జి తులసీదాస్ అనుచరుడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతాడ రాజులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు వైసిపి సీనియర్ నాయకులు మద్దిల రామారావు బుధవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కనిస వేతనాల చైర్మన్‌ని కలిసిన ఏమ్మెల్యే మామిడి

విశాలాంధ్ర - కొత్తూరు : ఏపీ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్‌గా విజయవాడలో ప్రమాణస్వీకారం చేసిన ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ జోన్ వన్ ఇంచార్జ్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పాతపట్నం నియోజక వర్గం శాసనసభ్యులు, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి. గోవిందరావు అయనతో పాటు కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వరప్రసాద్‌రావు ఉన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన శ్రీజ్ఞానజ్యోతి స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనారని స్కూల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు తెలిపారు. ఈ నెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకూ ఏలూరులోని అల్లూరి సీతారామారాజు స్టేడియంలో జరిగే ఈ పోటీలకు అండర్-16 విభాగం నుండి స్కూల్‌కు చెందిన విద్యార్థి, తాన్ని ఉమాశంకర్ షార్ట్‌పుట్ ఎంపికైనారని అన్నారు. ఈ సందర్భంగా స్కూల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, వెలమల భాస్కరరావు, బోర రామారావు, పాగోటి లక్ష్మీ, తర్ర సత్యన్నారాయణ, పి.ఈ.టి, పల్లి రాజు, స్కూల్ ఉపాధ్యాయులు అభినందనలు తెలియచేశారు.

కుంకుమ పూజలు

విశాలాంధ్ర - నందిగాం : దేవీ శరన్నవ రాత్రి మహో త్సవ వేడుకల్లో భాగంగా స్థానిక నీలమణిదుర్గ ఆలయం వద్ద బుధవారం కుంకుమ పూజలు నిర్వహించారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

విశాలాంధ్ర - నందిగాం : మండలం ఆనందపురం గ్రామానికి చెందిన ఇరు వర్గాల కొట్లాటలో ఇరువర్గాలపై ఏఎస్ఐ జిన్నారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేవడుతున్నార సి.ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బగాది రామలక్ష్మికి, తమ్మినాన మాదయ్యకు పొలంలో సాగు నీటి దగ్గర చిన్న చిన్న గొడవలు జరుగుతున్నాయి. సోమవారం రామలక్ష్మి మాదయ్యకి తిట్టిందని మాదయ్య రామలక్ష్మికి చేతితో కొట్టాడు. మేము లేని సమయంలో ఎందుకు కొట్టావని రామలక్ష్మీ భర్త భీష్మారావు, కుమారుడు హేమాచలం మాదయ్యకు బుధవారం కొట్టారు. రామలక్ష్మి ఇచ్చిన ఫిర్యారుపై మాదయ్య పైన, మాదయ్య ఇచ్చిన ఫిర్యాదుపై రామలక్ష్మి భీష్మారావు, హేమాచలంపై కేసు నమోదు చేశారు.

రక్తదానంలో యువత స్ఫూర్తిదాయకంగా నిలిచారు

- జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరావు
- కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : రక్తదానంలో యువతులు స్ఫూర్తిదాయకంగా నిలిచారని, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరావు బుధవారం అన్నారు. జాతీయ సేవా పథకంలో భాగముగా స్థానిక ఎల్ఐసి కార్యాలయం వద్దగల కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరావు, రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు, జిల్లా వైద్యాధికారి అనిత లతో కలసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ అన్ని దానాలలో, రక్తదానం మిన్న అని, రక్తదాన ప్రాముఖ్యత ఏంటో విద్యార్థినులకు వివరించారు. శ్రీకాకుళం జిల్లాలో రక్త కొరత ఎక్కువగా ఉందని, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచనల మేరకు, ప్రతీ కళాశాలలో రక్తదాన శిబిరాలను నిర్వహించి, ఎంతో మంది ప్రాణాలను కాపాడటంలో భాగమౌతున్నారన్నారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన రావు, జిల్లా వైద్యాధికారి అనితలు మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరానికి కళాశాల యాజమాన్యంతో పాటు, డైరెక్టర్ బిఎస్.చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివ శంకర్ పూర్తి సహాయ సహకారాలు అందించారని, ముఖ్యంగా పురుషులకు దీటుగా, విద్యార్థినిలు ముందుకు వచ్చి ఇంత మంది ప్రాణాలను కాపాడటం హర్షణీయమన్నారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థినులతోపాటు, ఈ రక్తదానంలో పాల్గొని రక్తదానం చేసిన డా.బి.ఆర్.అంబెద్కర్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కళ్లేపల్లి.ఉదయ్ కిరణ్ లకు జ్ఞాపికను, బంగారు పతకాన్ని అందించి, దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. రక్తధాన్ అమృత మహోత్సవ్ 2 .0 లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కెవేణు, ఎన్.ఎస్.ఎస్ పీవో ఎస్.హరిమానస, పి.పైడి రాజు, ఏపీవో డి.జగన్నాధం, ఆర్.రమాదేవి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు, రెడ్ క్రాస్ ప్రతినిధులు జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి.చైతన్య, జి.రమణ, బి.చిన్మయ రావు, కె.సత్యన్నారాయణ, బి.జగదీశ్, టెక్నీషియన్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

2026 జూన్ నాటికి టిడ్కో ఇల్లు : మున్సిపల్ కమిషనర్ నడిపేన

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి కోసంగిపురం వద్ద నిర్మిస్తున్న టిట్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి 2026 జూన్ కల్లా లబ్ధిదారులకు అందజేస్తామని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు. బుధవారం అంగీకారం 2025 కార్యక్రమంలో భాగంగా పీఎంఏవై 2.0 ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమంపై అంగీకార పోస్టర్లతో మహిళా సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద ప్రభుత్వం రూ.1,50,000 లు, రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు మంజూరు చేస్తుందని తెలిపారు. అలాగే పట్టణాలలో 2 సెంట్లు భూమి గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు భూమి మంజూరు చేయడం జరుగుతుందని, స్థానికంగా స్థలం లభ్యం కాకపోతే ప్రభుత్వం వారే స్థలంను కొని ఇస్తారని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ఇల్లు లేని పట్టణ పేద ప్రజలు అందరూ వినియోగించు కోవాలని కోరారు. గతంలో టిడ్కో ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు జూన్ 2026 నాటికీ ఇండ్లను పూర్తి చేసి అందిస్తామని కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సిఎల్‌టిసి సి.హెచ్. మల్లేశ్వరరావు, ఏపీ టిడ్కో సిఎల్‌టిసి జగన్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే మహిళలు ఆరోగ్యంగా జీవిస్తారు

విశాలాంధ్ర - హిరమండలం : బుధవారం మండల కేంద్రమైన హిరమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో స్వస్థనారీ -సశక్త పరివార్ కార్యక్రమం హిర మండలం పిహెచ్‌సి వైద్యాధికారి డా.,పీ సాయికుమార్, ఆయుర్వేద ఎండి వైద్యు రాలు డా. రాధిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ స్టాల్, మెడికల్ క్యాంపు స్టాల్, గర్భిణీ స్త్రీలకు చెకప్‌లు, ఆయుర్వేదిక్ మందుల స్టాల్, ఏర్పాటు చేశారు, వైద్యా ధికారి పీ.సాయికుమార్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తల్లులు, కౌమార బాలికలు, ఆరోగ్యం గా పౌష్టికహారం తీసుకోవాలని, ఆకుకూరలు, పళ్ళు,పాలు, గుడ్లు ఆహారంతో పాటు భూజించాలని, చెప్పారు. గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రం లో ఇచ్చిన బెల్లం చెక్కిలు, పౌష్టికహారం, గుడ్లు, బాలామృతం మొ ఆహార పదార్థాలు వారే భూజించాలని, వాటిద్వారా ఆరోగ్యం పెంపొందించుకోవాలని నేటి నారీమణులు స్వస్థత గా ఉంటే మిగతా పరివారం ఆరోగ్యం గా ఉంటారని ఆవిధంగా దేశం ఆరోగ్యం గా ఉంటుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైద్యధికారులతో పాటు పిహెచ్ఎన్ ఆర్ ఆదిలక్ష్మి, హెచ్‌వి రోజారాణి ఎంఎల్ హెచ్‌పిలు పీ జ్యోతి, ఏవినీత, స్వర్ణ, కవితహెల్త్ అసిస్టెంట్ వివిఎంవి రాజు, అంగన్వాడీ కార్యకర్తలు వి.మధుబాల,యూ. కామేశ్వరి, ఎన్.సుగుణ, జె.కాంతమ్మ, శోభా, రజని, నౌగూడ రమా, రాజేశ్వరి అనసూయ, ప్రేమకుమారి,ల్యాబ్ టెక్నీసియాన్ ఉషారాణి, ఆశ కార్యకర్తలు - సుశీల, రాజేశ్వరి, పీ.భాను పాల్గొన్నారు.

మాన్యువల్ పద్ధతిలోనే డీఎస్సీ అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహించాలి

ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్వీ.రమణమూర్తి, జి.రమణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : డీఎస్సీ 2025 అభ్యర్థులకు మాన్యూవల్ కౌన్సిలింగ్ ద్వారా ప్లేసులు కేటాయించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్వీ రమణ మూర్తి, జి.రమణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2025 బదిలీల్లో జిల్లాల్లో పని చేస్తున్న టీచర్లందరూ మాన్యువల్ కౌన్సిలింగ్లో బదిలీలు జరిగిన ఎస్టీటీలు మినహా వెబ్ కౌన్సిలింగ్ ద్వారా కౌన్సిలింగ్ జరిగిన స్కూల్ అసిస్టెంట్ లందరూ ఆన్లైన్ కౌన్సిలింగ్ పట్ల అసంతృప్తిగా ఉన్నారన్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా క్లస్టరు వేకెన్సీలు గురించి పూర్తి సమాచారం ఇవ్వకుండా అప్పటి అధికారులు వెబ్ కౌన్సిలింగ్ పేరిట సుదూర ప్రాంతాలు కేటాయించారని, ఇప్పటికీ ఆవేదన చెందుతూనే ఉన్నారన్నారు. డీఎస్సీ 2025 అభ్యర్థులందరికీ మాన్యువల్ పద్ధతిలోనే ప్లేసులు కేటాయించాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

గ్రామీణ ప్రజలకు గ్రామీణ వైద్యులు పైనే ఎక్కువ నమ్మకం

విశాలాంధ్ర - హిరమండలం : గ్రామీణ వైద్యులు అంటే గ్రామీణ ప్రజానీకానికి ఎక్కువగా వైద్యంపై ఎక్కువ నమ్మకం కల్గి ఉంటారని శ్రీకాకుళం మెడికవర్ ఆసుపత్రి వైద్యులు డా,, ఎస్ మనోజ్ కుమార్, డా,,ఎం.శ్రీరంగ, డా.ఎ.భాగ్యశ్రీలు అన్నారు. బుధవారం హిర మండలం లోని శ్రీ రూపా మురళి కళ్యాణమండపం లో శ్రీకాకుళం మెడికవర్ ఆసుపత్రి వైద్యలు మరియు ఎల్ఎన్ పేట, హిరమండలం, సరుబుజ్జిలి ఈ మూడు మండలాల్లోని గ్రామీణ వైద్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి వైద్యులు మాట్లాడుచూ గ్రామీణ ప్రజలకు రాత్రినక పగలనక రేయింపగలు తక్కువ ఖర్చు తో వైద్య సేవలు అందిస్తు న్న గ్రామీణ వైద్యులు అందరికి ధన్యవాదములు ఎన్నో ఏళ్ళు మీ సేవలను ఆనాథలు కు అభగ్యులకు దనికులకు పేదలకు మిత్రులకు శత్రువు లకు మీ వైద్య సేవలు అందిస్తూ వస్తున్నారు మా మెడికవర్ ఆసుపత్రి లో అందరూ సూపర్ స్పెషలిటీ వైద్యులుము ఎల్లవేళలా అందు బాటులో ఉంటున్నాము. మీరు చెప్పితేనే సమాజంలో ప్రజానీకం మీ మాటే వింటారు కనుక మా కార్పొరేట్ వ్ ఆసుపత్రికి రిపర్ చేయ వల్సిందిగా కోరారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలకు మంచి వైద్యం అందజేస్తామని కొనియాడారు, గ్రామీణ వైద్యులు అంతా ఐక్యతతో ఉండి ప్రజలు కు వైద్య సేవలు అందజేయాలనీ వైద్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ పిఆర్ఓలు జగదీశ్, మూర్తిలు గ్రామీణ వైద్యులు డా విస్ను ప్రసాద్ పండా, సీపాన రామచంద్ర మూర్తి, తంగి రామ్మూర్తి, ఎం.సింహచలం, తిరుపతి పండా, డా విదొర బాబు గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

డిమిరియా గ్రామ రహదారి వంతెన పూర్తి చేస్తాం

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - మందస : మండలం డిమిరియా గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వంతెన పూర్తి చేస్తామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. బలహీనపడి కూలిపోయే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో అక్కడి గ్రామ ప్రజలు సమస్యను తెలుగుదేశం పార్టీ నాయకుల ద్వారా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే శిరీష స్పందించి సంబంధిత జిల్లా అధికారులకు సమాచారం అందజేయడంతో, బుధవారం పంచాయతీరాజ్ శాఖ ఎస్.ఈ, ఈ.ఈ, డి.ఈ, ఏ.ఈ, మండల అభివృద్ధి అధికారి డిమిరియా గ్రామ రహదారి వంతెనను పరిశీలించారు. తగిన ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని అధికారులు వెల్లడించారు. గ్రామ సమస్యపై వెంటనే స్పందించి చర్యలు చేపట్టినందుకు ఎమ్మెల్యే గౌతు. శిరీష కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భావన దుర్యోధన, తమరియా భాస్కరరావు, రట్టి లింగరాజు, ముంజేటి చంద్రశేఖరరావు, కుప్పాయి గోపాలు, పల్లి చంద్రయ్య, సీర లోకనాథం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల హక్కులు రక్షించేందుకే 'సమతా సైనిక్ దళ్'

రాష్ట్ర మౌళిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరక్టర్ పి.ఎం.జె.బాబు

విశాలాంధ్ర - నరసన్నపేట : సమాజంలో బడుగు, బలహీన, అణగారిన వర్గాల హక్కులను రక్షించటానికి డా.బి.ఆర్.అంబేద్కర్ సమతా సైనిక్ దళ్ సంఘాన్ని ఏర్పాటు చేశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య సంక్షేమ, మౌళిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరక్టర్, పి.ఎం.జె.బాబు అన్నారు. బుధవారం సమతా సైనిక్ దళ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక బండివీధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జూనియర్ కళాశాల జంక్షన్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం సమతా సైనిక్ దళ్, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, చల్లా రామారావు మాట్లాడుతూ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని కులాలకు, మతాలకు అతీతంగా మానవహక్కుల కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్, దువ్వార రాజ్‌కుమార్, పేర నాగేశ్వరరావు, కురమాన సింహాచలం, కుంచి అంజిరాజు, బొచ్చ లక్ష్మీదేవి, ముద్దాడ జ్యోతి, బొచ్చ శాంతికుమారి, రేవతి, తలసముద్రం మోహనరావు, చిప్పాడ ముత్యాలు, చెన్న రమేష్, బొత్స వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా ప్రాంగణంలో కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఎచ్చెర్లలోని ఎన్టీఆర్ నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారితా కేంద్రంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మేనేజర్ పి. విమల బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. బ్యూటీషియన్, కంప్యూటర్, హెండ్ అంబ్రాయిడరీ కోర్సుల్లో చేరేందుకు పదో తరగతి విద్యార్హత కలిగి ఉండి 18-40 ఏళ్ల లోపు వయసు గల మహిళలు అర్హులన్నారు. కుల ధృవీకరణ, ఆధార్, రేషన్కార్డు, పుట్టిన రోజు పత్రాలతో పాటు రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో దరఖాస్తును వచ్చే నెల 3వ తేదీలోగా పంపించాలన్నారు. మిగతా వివరాల కోసం ఫోన్ నెంబర్లు 99485 30183, 70139 22923, 83095 480675.

తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

విశాలాంధ్ర - మందస : మండలం భేతాళపురం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు కీలు ఖగపతి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వంచే మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా విద్యాశాఖ అధికారి యస్. యాదయ్య చేతులు మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం మందస మండల ఉద్దానం ఉపాధ్యాయ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఖగపతిని తన స్వగృహంలో తనకు విద్యను బోధించిన ఉపాధ్యాయులు,తోటి ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా.వై.యస్.ఆర్.ఉద్యాన యూనివర్సిటీ మాజీ బోర్డ్ మెంబెర్ బత్తిని లక్ష్మణ్ మాట్లాడుతూ ఉద్దానం తీర ప్రాంతం మారుమూల భేతాళపురం గ్రామంలో అణగారిన బీసీ కులం నుంచి ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన కీలు ఖగపతి ఉపాధ్యాయ వృత్తిలో తెలంగాణ రాష్ట్రంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం గ్రామానికి

చాలా గర్వకారణమన్నారు.విద్య అనే ఆయుధాన్ని నమ్ముకొని చిన్నప్పటి నుంచే పేదరికాన్ని జయించాలని పట్టుదలతో 2012 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా తన ప్రయాణాన్ని మొదలు పెట్టిన అనతికాలంలోనే తన చదువు చెప్పిన స్కూల్‌కి 2017లో రాష్ట్ర స్థాయి అవార్డు తెప్పించారని అన్నారు. 2022లో శ్రీకాకుళం జిల్లా జానపద సాంస్కృతి అనే అంశంపై పి.ఎచ్.డి చేశారని, మరియు కేంద్ర ప్రభుత్వం న్యూఢిల్లీలో జాతీయ స్థాయిలో నిర్వహించిన సెమినార్‌కు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ తరుపున ఖగపతి పాల్గొనడం హర్షనీయమన్నారు .ఒక వైపు ప్రభుత్వ స్కూల్లో ఉపాధ్యాయుడిగా ఉంటూ నేటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆన్లైన్ క్విజ్ ఫోరమ్ అనే ఒక వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఉచితంగా ఆన్లైన్‌లో క్లాస్‌లు చెప్పి రెండు తెలుగు రాష్ట్రాల్లో 2025 డి.ఎస్.సి పరీక్షలో ఉచిత విద్య ద్వారా సుమారు 48 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఎంపిక అయ్యేందుకు దోహద పడ్డారన్నారు. జీవితంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి భేతాళపురం గ్రామానికి, ఉద్దానం ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.టి.ఎఫ్ మండల కార్యదర్శి కర్రి సుందర్ రావు, గ్రామకమిటీ కార్యదర్శి మడియా రుషి, సీనియర్ విద్యావకుడు బత్తిని ఉమాపతి, జుత్తు రామారావు,కీలు తవిటయ్య,బత్తిని లక్ష్మణ్ ,జుత్తు నారాయణ, గుంటు యువరాజ్, బైపల్లి మోహన్, ఉద్దానం ఉపాధ్యాయ ఐక్య వేదిక సభ్యులు దున్న రామారావు, పెద్దింటి భీమారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తమ్మ తల్లిని దర్శించుకున్న కూటమి నాయకులు

విశాలాంధ్ర - కవిటి : కోటబొమ్మాలిలో వైభవోపేతంగా చేపడుతున్న కొత్తమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా బుధవారం కవిటి మండల కూటమి నాయకులు కొత్తమ్మతల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు పొందల కృష్ణారావు, కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్నబాబు, పిఎసిఎస్ అధ్యక్షుడు బాసుదేవ్ ప్రధాన్, జెడ్ఆర్యుసిసి మెంబర్ శ్రీనివాస్ రౌలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎల్ఆర్ఎస్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

విశాలాంధ - కవిటి : లేఅవుట్ల రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)పై గ్రామాల్లో అవగాహన కల్పించాలని సుడా ప్లానింగ్ అధికారి డి.అనురాధ, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ పి.మోహన్‌లు అన్నారు.ఈ మేరకు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు దీనిపై అవగాహన కల్పించి పథకం అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను వివరించారు. వాటిని గ్రామాల్లో అవగాహన కల్పించి లేఅవుట్ల రెగ్యులరైజ్ చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అవగాహన కల్పిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్.త్రినాద్,డెప్యూటీ ఎంపీడీవో వై వరప్రసాదరావు పాల్గొన్నారు.

సరస్వతిదేవికి ఘనంగా పూజలు

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట పట్టణంలోని సీతారాంపేట వీధిలో శరన్నవ రాత్రులు సందర్భంగా సరస్వతిదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రతిరోజు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోంపేట పట్టణంలో సరస్వతిదేవి విగ్రహాన్ని ఒక్క సీతారాంపేటలోనే ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రతిరోజు దంపతులు కూర్చుని భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి మండవం వద్ద వీధిలోను విద్యుత్ కాంతులతో, లైటింగ్ సెట్టింగ్‌లు అందరినీ అలరిస్తున్నాయి. సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఉక్కపోతకు మహిళకు అస్వస్థత

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : కొత్తమ్మతల్లి దర్శణానికి వచ్చిన ఓ మహిళ బుధవారం ఉదయం పెట్టిన ఉక్కపోతతో అస్వస్తతకు గురై కళ్లుతిరిగి పడిపోయి ఎందిన సమీపంలో ఉన్న వైద్య శిభిరంలో ఉన్న డాక్టర్ వరుణ్ అమెకు వెంటనే ప్రధమ చికిత్స అందించారు. అయినా అ మహిళ స్పృహలోకి రాకపోవడంతో స్థానిక ప్రభుత్వ అసువత్రికి 108 సహాయంతో పంపించారు. ప్రస్తుతం అమె స్పృహలో లేదని, అమెకు మెలువవస్తే తప్ప అమె వివరాలు తెలియవని వైద్యులు తెలిపారు.

ఘనంగా ధన్వంతరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రాచీన వైద్యులు, ధన్వంతరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బోటనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, డా.పి.లత మాట్లాడుతూ భారతీయ ప్రాచీన వైద్యులైన అనచరకుడు, ధన్వంతరి, శుశ్రుతుడు తదితరులు ఆయుర్వేదం బాగా అభివృద్ధి చేశారన్నారు. సుగంధ ద్రవ్యాలైన లవంగాలు, మిరియాలు, అల్లం, దాల్చినచెక్క, ధనియాలు, మెంతులు, యాలకులు ద్వారా మన ఆరోగ్యం కాపాడుకోవచ్చని నిరూపించారన్నారు. అనంతరం కళాశాలలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిపారు.

అధినేతతో జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు

ప్రజల్లోకి కూటమి వైఫల్యాలను విస్తృతంగా తీసుకువెళ్లాలని ఆదేశాలు

విశాలాంధ్ర - ఆమదాలవలస : వైసిపి అధినేత మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో శ్రీకాకుళం జిల్లా వైసిపి అధికార ప్రతినిధి కోట గోవింద రావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి గోవిందరావు భుజం తట్టి బాగున్నావా అంటూ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని మాజీ సీఎంకు అందజేశారు. అనంతరం ఆమదాలవలస నియోజకవర్గ పరిస్థితులపై ఆరా తీశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, రాజకీయ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని చెప్పారు. పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు తగిన గుర్తింపు తప్పకుండా ఉంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆమదాలవలస నియోజకవర్గం లో వైసీపీ జెండా ఎగరవేయడం ఖాయమని పూర్వ వైభవానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వైసిపి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతీ ఒక్క నాయకుడు కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే మీ లాంటి వాళ్ళు పార్టీకి ఎంతో అత్యవసరమని, రానున్న రోజుల్లో గుర్తింపు పొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని భరోసా కల్పించినట్లు వివరించారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల భాగస్వామ్యంతో దేశ ప్రగతికి ఊతం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)లో విద్యార్థులు భాగస్వామ్యంతో దేశ ప్రగతికి ఊతం ఇచ్చినట్టవుతుందని రాష్ట్ర ఎన్ఎస్-ఎస్ అధికారి డాక్టర్ ఎం. సుధాకర్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ, ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్లో బుధవారం వేర్వేరుగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ 57వ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సేవా భావం, సామాజిక బాధ్యత, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు అందించేది ఎన్ఎస్ఎస్ అని చెప్పారు. ఎన్ఎస్ఎస్కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన కేంద్ర విద్యా, యువజన మంత్రిత్వ శాఖ మాజీ మంత్రి, ఏయూ పూర్వ అధ్యాపకులు ప్రొఫెసర్ వీకేఆర్వో రావు జయంతోత్సవాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. అడ్డయ్య, పూర్వపు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, ఎన్నెకే ఉప సంచాలకులు కె. వెంకట ఉజ్వల్, ఎన్వైకే కోఆర్డినేటర్ డాక్టర్ డి.వనజ, బెజ్జిపురం యూత్ క్లబ్ డైరెక్టర్ ఎం.ప్రసాదరావు, వర్సిటీ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. అనూరాధ, డాక్టర్ సీహెచ్.రాజశేఖరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు, పీవోలకు ప్రశంసాపత్రాలు అం దజేశారు. ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్ లో నిర్వహించిన క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ కేవీజీడీ బాలాజీ, ఏవో డాక్టర్ ముని రావ కృష్ణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.ముకుందరావు, డీన్ డాక్టర్ శివరామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ కె. వాసు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్లు క్రమశిక్షణే జూనియర్లకు ఆదర్శం

విశాలాంధ్ర - కవిటి : సీనియర్ల క్రమశిక్షణను జూనియర్లు ఆదర్శంగా తీసుకోని విద్యలో రానించాలని ఎంఈఓ ధనుంజయ మజ్జి,ప్రిన్సిపాల్ కె.సింహాచలం అన్నారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ విద్యలో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో జూనియర్లకు స్వాగతం పలికారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 సనపల రామకృష్ణ,సర్పంచ్ పూడి లక్ష్మణరావు, పాండవ చంద్రశేఖర్, ఆరంగి మదు, తివిక్రమరావు, బి.తిరుమల కుమార్, వజ్జ రంగారావు, హెచ్ఎం విశ్వనాథం,విశ్రాంతి అధ్యాపకులు పి.వి.రమణ, అధ్యాపకులు జి.విష్ణుమూర్తి, హరి,ఉగాది నాయుడు, శ్రీనుబాబు,అనసూయ, కరుణశ్రీ, డి రమేష్, ఎల్ ఆనంద్, జనార్ధన్, బి అంజన, విద్యార్థులు పాల్గొన్నారు.

28న పొందూరులో 39వ పురుషులు వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

విశాలాంధ్ర - ఆమదాలవలస : జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు సబ్ జూనియర్ జూనియర్ సీనియర్ పోటీలు జిల్లా స్థాయి 39వ పురుషులు మరియు 24వ మహిళల పోటీలు ఈనెల సెప్టెంబర్ 28 2025 యంగ్ స్టార్ యూత్ క్లబ్ పొందూరు ఎన్ వై కె అనుబంధ సంస్థ రూరల్ స్పోర్ట్స్ క్లబ్ స్వర్ణో త్సవ వేడుకలలో వేడుకలను భాగంగా వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించనున్నారు నిర్వాహకులు తెలిపారు. ఇందులో పాల్గొన్న పురుషులు మరియు స్త్రీలు ఆధార్ కార్డు మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు మరియు స్కూల్ డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ ఆదివారం ఉదయం 8 గంటలకి పొందూరులో నెహ్రూ పార్క్ వద్దకు హాజరు కాగ లరని జిల్లా వెయిట్ లిఫ్టింగ్ సెక్రటరీ కొత్తకోట శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే స్టేట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కరరావు యంగ్ స్టార్ యూత్ క్లబ్ కార్యదర్శులు ధర్మవరపు పోలినాయుడు మల్లిక రమణమూర్తి (బుజ్జి) సెల్ నెంబర్ 9550748966 మరియు 73065599118 వివరాలకు సంప్రదించాలని కొరారు.

ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టులదే కీలక పాత్ర

ఏపీ ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాల్

విశాలాంధ్ర - పలాస : ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టులదే కీలక పాత్ర అని ఆంధ్రప్రదేశ్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనెల గోపాల్ అన్నారు. గురువారం 25న ప్రపంచ ఫార్మసిస్ట్‌ల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ నలుమూలల గల ఫార్మసీ రంగ నిపుణులు ఫార్మసిస్ట్ లు జరుపుకునే వేడుకని అన్నారు. ప్రాచీన,మధ్య యుగాల్లో ఆయుర్వేదం. యునాని, చైనీస్, గ్రీకు, వైద్య విధానాల్లో మూలికలు, ఖనిజాలు, జంతు ఉత్పత్తులతో తయారు చేసే వారని అన్నారు. ఆధునిక ఫార్మసీ ఆవిర్భావం తరువాత ఫార్మసీ ప్రత్యేక శాస్త్రంగా అభివృద్ధి చెందిందని, రోగికి ప్రాణం పోసి, బ్రతికించేది డాక్టర్లు అయితే,వారు వాడే మందులకు ప్రాణం పోసేది ఫార్మసిస్టులే అని అన్నారు. ఇటీవల కాలంలో విదేశాలలో విద్య మరియు ఉపాధి అవకాశాల కోసం డాక్టర్ ఆఫ్ ఫార్మసీ అనే కోర్సులు ప్రవేశపెట్టి ఫార్మసీ రంగాన్ని బలోపేతం దిశగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగుల ఆరోగ్య స్థితిని కనుక్కొని మందులు ఇవ్వడమే కాక,ప్రజా ఆరోగ్య సేవలో అవగాహన,చైతన్య కార్యక్రమాలలో పాల్గొంటూ భాగస్వామ్యం అవుతుంటారని అన్నారు. ఫార్మాసిస్టులకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు పెంచాలని వృత్తిపరమైన శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వాలు నిర్వహించి మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా ఫార్మాసిస్టులకు ప్రభుత్వం ప్రత్యేకమైన భృతిని కల్పించాలని కోరారు. పే రివిజన్ కమిషన్ ద్వారా ఫార్మసిస్టుల జీతభత్యాలు పెంచాలని, ఫార్మసిస్ట్ వెజ్ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రపంచ ఫార్మసిస్ట్ డే వంటి రోజుల్లో ప్రభుత్వమే ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ లను బలోపేతం చేసి ఫార్మసిస్ట్ సమస్యలను త్వరగా పరిష్కరించి, నాణ్యమైన విద్య ప్రస్తుత వైద్య విద్యకు సరిపడే విధంగా ఫార్మసీ విద్యను కూడా ఆధునికరించాలని బోనెల గోపాల్ కోరారు.

శాస్త్రోక్తంగా మువ్వల పూజ

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం ముత్యాలపేట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ అమృత వర్షిని సహిత శ్రీ మృత్యుంజయశ్వర స్వామి వారి ఆలయంలో ఇచ్చాపురం కు చెందిన శ్రీ వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ వారు గత సంవత్సరకాలముగా ఇచ్చాపురంలో సుమారు 50 మంది చిన్నారులకు నాట్యంలో శిక్షణ నాట్య గురువు శృతి పట్నాయక్, చిన్నాగురు స్వామి ఆధ్వర్యంలో టీచర్స్ నీలాపు శైలు చాట్ల విజయలక్ష్మి శిక్షణను అందిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం 11 మంది చిన్నారులకు గజ్జల పూజను ఆలయంలో చిన్నా గురు స్వామి చేతుల మీదుగా జరిపించారు. ఈ పూజలో కే.సంజన బి.దీక్షిత,పూజ, పవిత్ర, నేహా, హని, శరణ్య, శ్రీజన్య, శ్రీవల్లి, సునంద, రక్షితలకు పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చంద్రశేఖర్ మాస్టర్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఐతమ్‌లో పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలోని స్థానిక ఐతమ్ కళాశాలలో బేసిక్ సైన్స్ విభాగానికి చెందిన ఆంగ్ల అధ్యాపక బృందం డాక్టర్ ఎం. పాపినాయుడు, అసోసియేట్ ప్రొఫెసర్ కె.ప్రకాష్ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్ శైలజ అసిస్టెంట్ ప్రొఫెసర్, కృష్ణ ప్రసాద్ మోదలవలస అసిస్టెంట్ ప్రొఫెసర్, సహ రచయితలు. డాక్టర్ పి.ప్రశాంతం అసోసియేట్ ప్రొఫెసర్, డా.వి.షారన్ లూథర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, రాంబాబు అసిస్టెంట్ ప్రొఫెసర్‌కె విజయలక్ష్మి అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎం.జనార్దనరావు అసిస్టెంట్ ప్రొఫెసర్,కలసి, రచించిన ఎసెన్షియల్ ఇంగ్లీష్ అనే నూతన పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరావు ఆవిష్కరించారు. ఈ సందర్బంగా పుస్తక రచియితలు వారు రచించిన పుస్తకం గురించి వివరిస్తూ, ప్రస్తుత ఇంజనీరింగ్ మొదటి ఏడాది విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని సులభ పద్దతిలో ఆంగ్లం పై మంచి పట్టు సంపాదించి పోటీ పరీక్షలలో ఎదుర్కొనే టువంటి రీతిలో హ్యూమన్ వాల్యూస్, ది నాలెడ్జి ఆఫ్ సొసైటీ, సీక్రెట్ ఆఫ్ వర్క్ మొదలగు వంటి అంశాలను ఉదాహరించినట్లు తెలిపారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస మండలం గాజుల కొల్లివలస సబ్ స్టేషన్ పరిధిలో గల వివిధ గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వర రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ డి ఎస్ ఎస్ వర్క్స్ ద్వారా నూతన ఫీడర్లు ఏర్పాటు, చెట్ల కొమ్మలు తొలగించటకు, విద్యుత్ లైన్ల నిర్వహణ కొరకు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. దీనివలన గాజుల కొల్లివలస, చిన్న జొన్న వలస, మునగవలస, అక్కులపేట, రామచంద్రపురం, పొన్నాం పేట చిట్టివలస, సైలాడ, ధన్నాన పేట, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ఈ అంతరాయాన్ని విద్యుత్ వినియోగదారులు గ్రహించాలని సూచించారు.

ఆకట్టుకున్న భూలోక మాత సైకత శిల్పం



విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం గొండ్యాల పుట్టుగ గ్రామంలో భూలోక మాత ఆలయం వద్ద నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల భాగంగా కవిటి బెహరావీధికి చెందిన గిరీష్ కుమార్ బెహరా చేతిలో రూపుదిద్దుకున్న భూలోక మాత సైకత శిల్పం అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులు సైకత శిల్పాన్ని వీక్షించి ప్రత్యేక పూజలు చేశారు.

మహిళల ఆరోగ్యంపై శ్రద్ధ

వైద్యులు శశిధర్

విశాలాంధ్ర - కవిటి : మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద వహించాలని రాజపురం పిహెచ్సి వైద్యులు శశిధర్ సూచించారు. ఈ మేరకు బుధవారం కవిటి మండలం కమలాయపుట్టుగ గ్రామంలో స్వస్థనారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కిశోర బాలికల పౌష్టికాహారం,మహిళల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం రక్త పోటు, మధుమేహం, కేన్సర్, రొమ్ము కేన్సర్, గర్భాశయం కేన్సర్పై వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సనపల కృష్ణారావు, వైద్య సిబ్బంది అభిమన్యు, ఎంఎల్హెచ్పి లక్ష్మి, దేవి ఏఎన్ఎం జమున ఆశ వర్కర్ కృష్ణవేణి విజయ, పుష్ప, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

సిహెచ్‌సి సూపరింటెండెంట్ డా.పాపినాయుడు

విశాలాంధ్ర - పలాస : ఎయిడ్స్ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని.. అసురక్షిత లైంగిక సంబంధాలకు దూరంగా ఉండాలని పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. తమ్మినేని పాపి నాయుడు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్' కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ఆవరణలో ఎల్ఈడి తెరపై. హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్.పాపినాయుడు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలని, తద్వారా హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టవచ్చని అన్నారు. గర్భిణీ స్త్రీలు తప్పని సరిగా హెచ్ఐవి పరీక్షలు చేపించుకోవాలని, యువత అసురక్షిత లైంగిక సంబంధాలకు దూరంగా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో విధిగా కండోమ్ క్రమ పద్ధతిలో వాడాలని తెలిపారు. ఐసిటిసి కౌన్సిలర్ బగాతి. శ్రీకాంత్ నిర్వహించిన కార్యక్రమంలో హెడ్ నర్స్ ఉమామహేశ్వరి టెక్నీషియన్లు శివ ప్రసాద్, ఢిల్లీ రావు, శోభారాణి,టిబి సూపర్ వైజర్ కోటేశ్వరరావు,జూనియర్ అసిస్టెంట్స్ ఉదయ్ కుమార్,భాస్కర్ , ఫిజియోథెరపిస్ట్ మనోజ్ కుమార్ , మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకోవాలి

జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్‌తో వై.ఎస్.జగన్ సూచన

విశాలాంధ్ర - నరసన్నపేట : శ్రీకాకుళం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోని గ్రామాల స్థాయిలో ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో తెలుసుకొని, వాటి పరిష్కారం వైసిపి ద్వారా చేయాలని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసిపి రాష్ట్ర అధ్యక్షులు, వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మంగళగిరిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఇన్‌ఛార్జ్‌లు, జిల్లా పార్టీ అధ్యక్షులు హాజరయ్యారు. వైసిపి బలోపేతం, రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజకీయ వ్యూహాలు, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర విషయాలపై జగన్ చర్చించారు. శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ మర్యాదపూర్వకంగా జగన్మోహన్‌రెడ్డిని కలిశారు. ఆయనతో పాటు జిల్లాలో టెక్కలి, ఆమదాలవలసకు చెందిన ఇంఛార్జ్‌లైన పేరాడ తిలక్, చింతాడ రవికుమార్‌తో పాటు పార్టీ నాయకుడు, కిల్లి సత్యన్నారాయణతో జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో వైసిపి బలాన్ని పెంచాలని, రాబోయే రోజుల్లో పార్టీ కార్యకర్తలను ప్రజలతో మరింత దగ్గర సంబధాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఒకేషనల్ వృత్తి విద్య కోర్సులతో నైపుణ్యాభివృద్ధి

విశాలాంధ్ర - మందస : మండలం హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత ఫ్లస్ పాఠశాలలో 10,11,12 తరగతులకు చెందిన ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ ట్రేడ్స్ కు చెందిన విద్యార్థులు పది రోజుల పాటు ఇంటర్న్ షిప్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా బుధవారం హరిపురంలో గల వివిధ ఎలక్ట్రికల్ రిపేర్ షాప్స్ , ఎలక్ట్రానిక్ షాప్స్ మరియు సచివాలయాలు, కంప్యూటర్ నైపుణ్యం సెంటర్ లకు వెళ్లి శిక్షణ పొందారు. విద్యార్థులకు ఎలక్ట్రికల్ మరియు కంప్యూటర్ నైపుణ్యం మీద అవగహహన కల్పిస్తున్నారు. అలాగే ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు ముఖ్యంగా స్వయం ఉపాధి వృత్తి నైపుణ్యం మరియు ఫ్యూచర్ లో డిగ్రీ లేదా బీటెక్ లాంటి ఇంజినీరింగ్ పూర్తి చేసుకున్న తర్వాత ఏ విధమైన నైపుణ్యం కోర్స్ తీసుకో వాలనే దాని పైన అలాగే విద్యార్థులకు ఒకేషనల్ వృత్తి విద్య కోర్సుల పైన అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంను ఒకేషనల్ ట్రైనర్స్ టి.శ్రవణ్ కుమార్ మరియు పి.సురేష్ పరివేక్షణలో నిర్వహించారు. విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమంకు అవకాశం కల్పించిన హరిపురం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.గోపీచంద్, ఇంచార్జ్ సాంబమూర్తి, రమణ, ఒకేషనల్ కోఆర్డినేటర్ తిరుపతి రావు, శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి

విశాలాంధ్ర - పలాస : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి అన్నారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ వేడుకలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ, నూతనంగా కళాశాలలో అడుగుపెట్టిన విద్యార్థులకు స్వాగతం పలికారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాలలో జరిగే అన్ని రకాల సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, తమ ప్రతిభను చాటుకోవాలని ఆమె సూచించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలను చదివిస్తున్నారని వారి ఆశలను వమ్ము చేయకుండా విద్యపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. ఈ వేడుకలలో భాగంగా జరిగిన పలు పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ వేడుకలలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు కనువిందుగా మారాయి.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

26న కంచిలిలో రైతు ధర్నా

అన్ని వర్గాలు హాజరు కావాలని ఇప్పిలి దంపతుల విజ్ఞప్తి

విశాలాంధ్ర - సోంపేట/కంచిలి : రైతాంగం తీవ్రంగా ఎదుర్కొంటున్న ఎరువుల సమస్యపై నిరసన తెలిపేందుకు ఈ నెల 26న శుక్రవారం కంచిలి తహాశీల్దార్ కార్యాలయం వద్ద రైతు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు పేర్కొన్నారు. దీనిపై బుధవారం కంచిలిలోని జెడ్పీటీసీ కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎన్నడూ లేనంతగా ఈ ఏడాది ఎరువుల విషయంలో రైతులు గడ్డు పరిస్థితిని ఎదుర్కొవడం చాలా బాధాకరమని అన్నారు. ఆలస్యంగా వర్షాలు కురవడం, నాట్లు కూడా ఆలస్యంగా జరగడం ఒక సమస్య కాగా ఎరువుల కొరత తీవ్రంగా వేధించడం మరో సమస్య అని అన్నారు. జిల్లా కలెక్టర్‌కు, ముఖ్యమంత్రికి స్వయంగా ఈ సమస్యపై లేఖలు రాసినా జిల్లా పరిషత్ సమావేశంలో సమస్యను ప్రస్తావించినా, మీడియా ద్వారా విజ్ఞప్తి చేసినా రైతులకు చాలీ చాలని విధంగా మొక్కుబడి సరఫరా తప్పా అవసరమైన మేరకు యూరియా సరఫరా చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. దీనిపై నిరసన తెలిపేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ హాజరు కావాలని కోరారు.

జాతీయ సేవా పథకం ఉత్తమ సేవలకు సత్కారం

విశాలాంధ్ర - ఆమదాలవలస : జాతీయ సేవా పథకం దినోత్సవం లో భాగంగా ఉత్తమ సేవలు అందించిన ప్రోగ్రాం అధికారులకు, వాలంటీర్లకు సత్కారం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ లో బుధవారం జరిగిన జాతీయ సేవా పథక దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉన్న ప్రోగ్రామ్ అధికారులు, వాలంటీర్స్ పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆమదాలవలస జలుమురు రవిబాబు ఆధ్వర్యంలో విద్యార్థులు జానపద గ్రూప్ డాన్స్ లో పాల్గొని ప్రథమ స్థానాన్ని సాధించారు. అంతేకాకుండా జానపద గీతాలలో కూడా ఆమదాలవలస కళాశా లకు ఫస్ట్ ప్రైజ్ లభించింది. అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథక దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందించిన ప్రోగ్రామ్ అధికారులకు, వాలంటీర్లకు మెమెంటోలతో పాటు, ప్రశంసా పత్రాలు, దుస్సాలువతో సత్కరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆమదాలవలస జాతీయ సేవా పథకం అధి కారి జలుమూరు రవిబాబును ఉత్తమ ప్రోగ్రామ్ ఆఫీసర్గా సన్మా నించారు. ఉత్తమ ఒలంటీర్లుగా మావుదూరు సింధు, మావుదూరి శర్మ లను కూడా సత్కరించారు. ఉత్తమ అధికారిగా ఎన్నికైన రవిబాబును ప్రిన్సిపల్ శ్యాంసుందర్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, రోటరీ క్లబ్ ఆముదాలవలస, కుటుంబ సభ్యులు జె.జె. మోహన్‌రావు, భాస్కరరావు, జె.కె.వెంకటేశ్వరరావు అభినంద నలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్.ఎస్.ఎస్ ప్రతినిధి సుధాకర్, రిజిస్ట్రార్ బిడ్డిక అడ్డయ్య, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ డి.వనజ ఇతర డిపార్ట్మెంట్స్ అధికారులు పాల్గొన్నారు.